232

**II**

Total No. of Questions – 21
Total No. of Printed Pages - 2

Regd. No.

## Part - III
## ZOOLOGY, Paper – II
### (Telugu Version)

**Time : 3 Hours]** **[Max. Marks : 60**

గమనిక : ఈ క్రింద సూచనలను జాగ్రత్తగా చదవండి.

(i) విభాగము – 'A' లోని అన్ని ప్రశ్నలకు, విభాగం – 'B' లోని ఆరు ప్రశ్నలకు, విభాగం – 'C' లోని రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానములు వ్రాయవలెను.

(ii) విభాగము – 'A' లోని ప్రశ్నల సంఖ్య 1 నుండి 10 వరకు "అతి స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానములు 5 పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు రెండు మార్కులు. ఈ ప్రశ్నలన్నింటికి తప్పని సరిగా ఒకేచోట అదే వరుసలో సమాధానములు వ్రాయవలెను.

(iii) విభాగము – 'B' లోని ప్రశ్నల సంఖ్య 11 నుండి 18 వరకు "స్వల్ప" సమాధాన ప్రశ్నలు. వీటికి సమాధానము 20 పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు నాలుగు మార్కులు.

(iv) విభాగము – 'C' లోని ప్రశ్నల సంఖ్య 19 నుండి 21 వరకు "దీర్ఘ" సమాధాన ప్రశ్నలు. ప్రతి సమాధానము 60 పంక్తులకు పరిమితము. ఒక్కొక్క ప్రశ్నకు ఎనిమిది మార్కులు.

(v) విభాగము – 'B' మరియు విభాగము – 'C' ల లోని ప్రశ్నలకు అవసరమైన చోట పటములు గీసి, భాగములు పేర్కొనవలెను.

### విభాగము – A **10 × 2 = 20**

**సూచన :** ఈ క్రింది అన్ని ప్రశ్నలకు 5 పంక్తులలో సమాధానములు వ్రాయండి.

1. క్లోరైడ్ విస్తాపం అంటే ఏమిటి ?

2. గుచ్ఛగాలనాన్ని నిర్వచించండి.

3. మానవ మెదడును కప్పి వుంచే రక్షణ పొరల పేర్లు తెలపండి.



www.eenadupratibha.net

4. పూర్ణ లేదా శూన్య అనుక్రియ అంటే ఏమిటి ?

5. డయాబెటిస్ ఇన్‌సిపిడస్, డయాబెటిస్ మెల్లిటస్‌ల మధ్యగల భేదాన్ని వివరించండి.

6. అప్పుడే జన్మించిన శిశువులకు 'కొలోస్ట్రమ్' అత్యావశ్యకం. నిరూపించండి.

7. జనాభా విస్ఫోటనానికి రెండు కారణాలు తెలపండి.

8. స్త్రీరోత్పాదక రుతుస్రావ నిరోధక పద్ధతి వల్ల కలిగే లాభాలను పేర్కొనండి.

9. 'గార్డియన్ ఏంజెల్ ఆఫ్ సెల్ జీన్‌మ్ ' అని దేన్ని సాధారణంగా పిలుస్తారు ?

10. ఎలక్ట్రోకార్డియోగ్రఫీ అంటే ఏమిటి ? ECG లో సాధారణ భాగాలు ఏవి ?

## విభాగము – B

**6 × 4 = 24**

**సూచన :** ఈ క్రింది వానిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు **20** పంక్తులలో సమాధానములు వ్రాయుము.

11. శ్వాస వ్యవస్థ రుగ్మతలను వివరించండి.

12. మూత్రపిండం నిలువుకోత పటం గీసి, భాగాలను గుర్తించండి.

13. కోరి వలయం అంటే ఏమిటి ? ప్రక్రియ గురించి వివరించండి.

14. అడిసన్స్ వ్యాధి, కుషింగ్స్ సిండ్రోమ్ గురించి వ్రాయండి.

15. B – కణాల గురించి లఘుటీక వ్రాయండి.

16. మానవులలో లింగ నిర్ధారణ ఏవిధంగా జరుగుతుంది ?

17. ఎరిత్రోబ్లాస్టోసిస్ ఫీటాలీస్‌ను వివరించండి.

18. వివిధ రకాల కాన్సర్ లను వివరించండి.

## విభాగము – C

**2 × 8 = 16**

**సూచన :** ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానములను **60** పంక్తులతో వ్రాయుము.

19. మానవుడి గుండె నిర్మాణాన్ని చక్కటి పటాలతో వివరించండి.

20. పటం సహాయంతో మానవ "పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థ" ను వివరించండి.

21. క్రిస్ – క్రాస్ అనువంశికత అంటే ఏమిటి ? మానవుడిలో సంప్రాప్తించే ఒక లింగ సహలగ్నతో అంతర్గత లక్షణాన్ని వివరించండి.

---



www.eenadupratibha.net